18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 8 డిసెంబర్ 2024 పేజీలు : 9

## చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు...?

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 07):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగింది ఇప్పుడున్న ప్రభుత్వం చెక్కు నుంచి చేతులు దులుపుకుంటే ఊరు కునేది లేదని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సి పల్ కార్పొ రేషన్ బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయం నందు శనివారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మిగతా 2లో

# వెలమలను ఉద్దేశించి మాట్లాడలేదు

**తప్పుగా భావిస్తే నా మాటలను ఉపసంహరించుకుంటున్నా : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 07) : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యలపై ఆదివారం ఆయన మీడియా సమావేశంలో స్పష్టత ఇచ్చారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ పాలనపై ఆ వ్యాఖ్యలు చేయడం జరిగిందని, కావాలనే కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తను మాట్లాడిన మాటలను ముందు, వెనక తొలగించి వారి వ్యూస్ కోసం వివాదాస్పదం అయ్యేవిధంగా బయటపెట్టారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల నుండి ఎదిగిన నాయకుడిగా తనకు ఎవరిని కించపరచాలని గానీ, మనోభావాలు దెబ్బతీయాలనే ఉద్దేశం ఏనాడు ఉండదని అన్నారు. అన్ని సామాజిక వర్గాల ఐక్యత తోనే తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యానని, నా మాటల ద్వారా ఎవరివైనా మనోభావాలు దెబ్బతిని ఉంటే వాటిని ఉప సంహ రిం చు కుం టున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రఘు నాయక్, బాల్‌రాజ్ గౌడ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల, ఉప-కులాల
# వర్గీకరణపై సమావేశం

**కలెక్టర్ గౌతం పోట్రూ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,07):షెడ్యూల్డ్ కులాల ఉప-కులాల వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనాన్ని నిర్వహించేందుకు విచారణ కమిషన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ (మాజీ హైకోర్టు న్యాయమూర్తి) ఈ డిసెంబర్ నెల 10న ఉదయం 10:30 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, కొంగర్ కలాన్ నందు ఉపస్థితి అవుతారని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ శనివారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, షెడ్యూల్డ్ కులాల రిజర్వ్ కేటగిరీలోని ఉప-కులాల వర్గీకరణపై కమిషన్ వివిధ వర్గాల నుండి వచ్చిన వినతులను స్వీకరించడంతో పాటు వాటిని జాగ్రత్తగా పరిశీలించి, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్, 1952 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు అందించనుంది. అని పేర్కొన్నారు.అదే విధంగా, కలెక్టర్ పేర్కొంటూ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల వారు ఈ సమావేశంలో పాల్గొని తమ అభ్యంతరాలను, వినతులను సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు, అభ్యర్థనలు కమిషన్ కు అందజేయాలి. అని తెలిపారు.ఈ కార్యక్రమం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, వారికి సమాన న్యాయం చేయడంలో ఒక కీలకమైన అడుగు అని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో
# నూతన వొరవడి సృష్టిస్తుంది

**▸▸ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ▸▸ ఆర్.వి. కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రోగ్రామ్ అవార్డును అందుకున్న డా. శ్రీదేవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః ఎర్రగడ్డలోని రాష్ట్ర టిబి శిక్షణ మరియు ప్రదర్శన కేంద్రంలో నిర్వహించిన సమీక్ష సమావేశం తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలట్రిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్లకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి, తెలంగాణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఎమ్‌డీ ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో నేషనల్ టిబి ఎరిడికేషన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన డా. శ్రీదేవి ని ఉత్తమ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డుతో గౌరవించారు. ఈ అవార్డును జి. కిషన్ రెడ్డి, ఆర్.వి. కర్ణన్,ఐఏఎస్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.ముఖ్య అతిథి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో నూతన ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి జిల్లా ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పని చేయడం దేశ టిబి నిర్మూలన లక్ష్యానికి దోహదపడుతుంది, అని పేర్కొన్నారు.డా. శ్రీదేవి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపిస్తూ, మెడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ స్వామి, జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది తరపున ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# గంజాయి ముఠా అరెస్ట్

**యువతకు హెచ్చరిక 26 కిలోల గంజాయి, కారు, రెండు బైకులు స్వాధీనం**




శామీర్ పేట, మేజర్‌న్యూస్(డిసెంబర్ 07)ః తక్కువ సమయంలో అధిక సంపాదన లక్ష్యంగా గంజాయి స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్న అంతరాష్ట్ర ముఠాను శామీర్ పేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడిలో 26 కిలోల చయగంజాయి, ఓ కారు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ శ్రీనాథ్ తెలిపారు.

**ఏసీపీ రాములు తెలిపన వివరాల ప్రకారంః**

హైదరాబాద్ దూల్ పేట్‌కు చెందిన అనికేష్ సింగ్, జైల్లో ఏర్పడిన సంబంధాలతో ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లాకు చెందిన గంజాయి స్మగ్లర్ మీనా భాయ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఫ్యామిలీ ట్రిప్ రూపంలో నకిలీ ప్రయాణ పథకం రూపొందించి, డ్రైవర్ నయన్ దాస్, గీత మండల్, గీత మి, మరియు ఒక మైనర్ బాలికతో కలిసి 13 లక్షల రూపాయల విలువైన 26 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నం చేశారు. మిగతా 3లో



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 7) ః గ్రంథాలయాలు విజ్ఞానం భాండాగారాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో రూ.1కోటి80లక్షల నిధులతో గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాల్లో మంచి మంచి పుస్తకాలు ఉంటాయని, గ్రంథాలయాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా 2లో

# 70 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి శాసనసభ్యులు సబిత ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 07):70 మంది లబ్ధిదారులకు 70 లక్షల రూపాయల విలువ గలిగిన చెక్కులను మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజా ప్రతినిధులతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు . ఈ సమావేశంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్రప్రకాష్ రెడ్డి, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి ఇందిరా దేవి, డిప్యూటీ తహసిల్దార్ మణిపాల్ రెడ్డి, వారి సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదు...?

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... అప్పులు తెచ్చి ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన ఆడపిల్లలందరూ కూడా కల్యాణ లక్ష్మి ఎప్పుడూ వస్తుందా అని ఎదురు చూస్తున్నారనిఅన్నారు. అంతేకాకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీ తులం బంగారం ఎప్పుడూ ఇస్తారు అని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని మీరు చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సబితా ఇంద్రారెడ్డి సంవత్సర కాలంగా ఎన్ని చెక్కులు పంపిణీ చేసిన అన్ని కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, ఎమ్మార్వో ఇందిరా దేవి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి,ఫ్లోర్ లీడర్ ఎస్.అర్జున్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అధ్యక్షులు రామిడి రామిరెడ్డి పెద్దబావి ఆనందరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో మహిళలను భాగస్వామ్యం చేస్తాం

### – బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 9 వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో మహిళలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించామన్నారు. ఈ మేరకు మధ్యాహ్నం 1.30 నిమిషాలకు కార్యక్రమం ఉంటుందని, సోమవారం అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

★ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య

★ మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : ఈ నెల 28,29 తేదిలలో ఇబ్రహీం పట్నంలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాచం కృష్ణమూర్తి భవన్‌లో మండల కార్యదర్శి రావుల జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అలుపెరగని పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీకి విరాళాలు ఇచ్చి మహాసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కె శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు, ఆర్ స్వామి, మార బుగ్గ రాములు, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, పులగళ్ల గోపాల్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, లెనిన్, యాట జగన్, సుధాకర్, పగడాల విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### డీసీసీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 07) : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, సామాజిక మాధ్యమాల్లో వికృత పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీసీసీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుడైన వీర్లపల్లి శంకర్ పేదల కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని, అలాంటి ఉన్నతమైన వ్యక్తి పట్ల కొందరు రాజకీయ కుట్రతో ఉద్దేశపూర్వకంగానే సోషల్ మీడియాలో వ్యతిరేఖంగా ప్రచారం చేస్తున్నారని, వారిపై కఠినంగా వ్యవహరించాలని షాద్‌నగర్ పోలీసులను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జాంగారి రవి, నెహ్రూ నాయక్, సింగపాగ అనిల్ కుమార్, సాయిలు, చించోడ్ శ్రీధర్, యాదయ్య, దేవగిరి కృష్ణ, రాజు, శివ, తదితరులు ఉన్నారు.

## అయ్యప్పనామస్మరణతో మారుమ్రోగిన సలివేంద్రగూడ



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): నందిగామ మండలం సలివేంద్రగూడ గ్రామానికి చెందిన అయ్యప్పమాలధారణ గురుస్వామి గోవు సురేష్‌యాదవ్ నివాసంలో శనివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాలధారణ గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల అయ్యప్పనామస్మరణతో సలివేంద్రగూడ మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07): తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయక త్వంలో విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ అన్నారు. ప్రజా పాలన ఏడాది పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని నేదునూరు మోడల్ స్కూల్‌లో ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నియోజకవర్గం అధ్యక్షులు అక్కిరెడ్డి దీక్షిత్‌రెడ్డి, మండల అధ్యక్షులు అలేటి ప్రభాకర్‌లు విద్యార్థులతో కలిసి సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, మెస్ చార్జీలు పెంపు, నియోజకవ ర్గానికి ఒక ఇంటిగ్రేడెడ్ స్కూల్, స్కిల్ యూనివర్సిటి ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వరికుప్పల బాబు,ఎన్‌ఎస్‌యుఐ నాయకులు శివ.నయిమ్,కార్తిక్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.2.5 లక్షలు విరాళం



కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07): కందుకూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పురాతన నల్లపోచమ్మ దేవాలయం పునః నిర్మాణం కోసం దాతల సహకారం అందిస్తున్నారని మాల సంఘం సభ్యులు పేర్కొన్నారు. దేవాలయం నిర్మాణం కోసం కాంట్రాక్టర్ రామ్ వంశీ రూ.2.5 లక్షల రూపాయలను శనివారం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో త్వరలో అమ్మవారి దేవాలయంలో పూర్తి చేస్తామని అన్నారు. ఈసందర్భంగా దాతకు కృతజ్ఞలు తెలిపారు కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**మొదటిపేజీ తరువాయి...** ప్రతి ఒక్కరు చదవాలనే తపన, ఆసక్తి ఉంటే సాధించలేనిది ఏమిలేదని, విద్యకు ధనిక, పేద అనే బేధం లేదన్నారు. విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు. బీసీ, మైనార్టీ,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తుందన్నారు. భవిష్యత్తు తరాలు మంచి నైపుణ్యం, విద్యను పొందడం కోసం ఈ గ్రంథాలయం ఉపయోగపడుతుందన్నారు. పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు విద్యాబండాగారాలుగా నిలుస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రంథాలయం ఆవరణంలో మంచి అక్సిజన్, నీడనిచ్చే చెట్లను పెంచాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మద్దెల శ్రీను, పాండు ఉన్నారు.

# సంక్రాంతి సంబురాలు బ్రోచర్ విడుదల..



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 7)ః మనికొండ మున్సిపల్‌లోని కాకతీయ పౌండేషన్ ఆద్వర్యంలో కమ్మవారి సంక్రాంతి సంబురాల బ్రోచర్‌ని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చల్లా కొదండరామ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 5వ తేదిన కె ఎల్ యూనివర్సిటి బాచుపల్లి హైదరాబాద్ క్యాంపస్ 60 ఎకరాల స్థలంలో లక్షమందితో నిర్వహించాలని అనుకుంటున్నాం అన్నారు. కమ్మ సంఘం పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## మాతృదేవోభవ అనాధ ఆశ్రమ నిర్వాహకులకు అవార్డులే...అవార్డులు



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 07):హెవెన్ హోమ్స్ సొసైటీ 20వ వార్షికోత్సవ సందర్భంగా హెవెన్ హోమ్స్ సొసైటీ ఫౌండర్ జీ వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న సమాజ సేవకులను గుర్తించి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో హైదరాబాదు రవీంద్రభారతిలో సేవా భారతి అవార్డు 2024 అందించడం జరిగింది. ఇందులో భాగంగా మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు అనాధలు తప్పిపోయిన వారిని బాగు చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టుగిరి ఇందిరా దంపతులకు సిబిఐ మాజీ జెడి వీవి లక్ష్మీనారాయణ చేతుల మీదగా సేవా భారతి అవార్డు 2024 అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...అనాథలు మానసిక వికలాంగులకు సేవలో గట్టు గిరి ఇందిరా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనియాడారు. చనిపోయిన అనాథ శవాలకు సొంత కొడుకుకు తల కొరివి పెట్టి వారికి అంత్యక్రియలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. గట్టుగిరి ఇందిరా దంపతులు మాట్లాడుతూ... ఇప్పటి వరకు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 182 అవార్డులు అందుకోవడం జరిగిందని అదేవిధంగా మేము చేస్తున్న సేవలను గుర్తించి సేవా భారతి అవార్డు 2024 అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సమాజసేవ పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిల్లా సెషన్స్ జడ్జి నేరెళ్ల మల్యాద్రి, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ అనురాధ మేడోజు, కీర్తి లతా గౌడ్, డాక్టర్ ఎన్ ఎస్ సుధారాణి, సుధాకర్ గండే, సాయిబాబా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావం కోసం కాదు.. సమస్యను పరిష్కరించేందుకే వచ్చాను

● మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ● ఘట్‌కేసర్‌లో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంను సందర్శించిన ఈటెల






ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్, 07):

సంఘీభావానికి కాదని బ్రిడ్జ్ సమస్యను పరిష్కరించేందుకే వచ్చానని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్-కొండాపూర్ మార్గంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరమును పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ శనివారం సాయంత్రం సందర్శించి మాట్లాడుతూ ఘట్‌కేసర్ తో పాటు నాటి తన నియోజకవర్గంలోని జమ్మికుంటలో ఒకే సమయంలో బ్రిడ్జ మంజూరు అయిందని అక్కడ ఆనాడే నిర్మాణం పూర్తికాగా సకాలంలో బిల్లులు చెల్లించక ఘట్‌కేసర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోవడం బాధాకరమన్నారు. గత పాలకులు బిల్లులు చెల్లించని కారణంగా అనేకమంది సర్పంచులు కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని నేటికీ అదే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలపడం కోసం తాను రాలేదని స్థానిక పార్లమెంటు సభ్యుడుగా బాధ్యత కలిగిన వ్యక్తిగా సమస్య పరిష్కరించడం కోసమే రావడం జరిగిందన్నారు. కళకళలాడే ఘట్‌కేసర్ అర్ధాంతరంగా నిలిచిపోయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులతో దుమ్ముదులితోపాటు వెలవెలబోతోందని అన్నారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించి పనులు త్వరలోనే పూర్తయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరవింపజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి- మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్‌సారా శ్రీనివాస్ గౌడ్, నాయకులు కంభం లక్ష్మారెడ్డి, కరుణాకర్, సిరాజ్, ప్రమోద్ గుప్తా, కమలాకర్, విక్రాంత్ రెడ్డి, రొడ్డ యాదగిరి, మురళి, దీక్షలో కూర్చున్న వారిలో హనుమాన్, నరేష్, రమేష్ రవిశంకర్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది రక్షణే ప్రజా ఆరోగ్యం - పీపీ కిట్స్ పంపిణీ




కీసర, మేజర్ న్యూస్(డిసెంబర్,07): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన విజయోత్సవాలు"లో భాగంగా శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బందికి పీపీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "పారిశుద్ధ్య సిబ్బంది సమాజానికి ఎంతోముఖ్యమైన సేవలు అందిస్తున్నారు. వారికి రక్షణ కిట్స్ అందించడం ద్వారా వారి ఆరోగ్యం కాపాడుతూ, సమాజ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచగలుగుతాం." అని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "స్వచ్ఛతను కాపాడడంలో పారిశుద్ధ్య సిబ్బంది వెన్నెముకలా పనిచేస్తున్నారు. వారి సేవలను గౌరవించటమే కాకుండా, వారి ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అవసరం." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. **"సమాజ సేవకుల కోసం రక్షణ కిట్స్ అందించడం మనందరి బాధ్యత."** అంటూ అధికారులు

## నూతన బోరు పనులు ప్రారంభం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మండల పరిధిలోనిమొరంగ పల్లి గ్రామ దుర్గా మాత ఆలయం దగ్గర ప్రజల సౌకర్యార్థం మాజీ ఎంపీపీ ఓ గ్గ మల్లయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ వెంకటయ్య సమక్షంలో కొత్త బోరు పనులను శనివారం ప్రారంభించారు. విద్యార్థులు ఆలయం వచ్చే భక్తులు గ్రామస్తులు అవసర నిమిత్తం కొంతమంది. గ్రామ పెద్దలు మండల కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో ఎస్. డిఎఫ్ నిధుల ద్వారారెండు లక్షల విలువ గల మంచినీటి బోరు వేయడం జరిగిందని తెలిపారు. దీంతో దుర్గా భవాని మాత ఆలయం దగ్గర నూతన బోర్ వేసేందుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతిరెడ్డి వెంకట్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేల



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): దోమ మండల పరిధిలో ని రాకొండ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో స్వయ పరిపాలన దినోత్సవం శనివారం నా డు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోప్రాధనోపాధ్యాయు రఘుపతి రెడ్డి, చెన్నయ్య, క్రాంతికుమార్, విద్యార్థులు పాలుగోన్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్

**శామీర్ పేటలో పట్టివేత:**

మేడ్చల్ ఎస్ఓటి మరియు శామీర్ పేట పోలీసులు అందిన సమాచారం మేరకు కారు, బైకులను శామీర్ పేట శివార్లలో నిలిపి తనిఖీ చేయగా, సీట్ల కింద దాచిన గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఏడు మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

**స్వాధీనం చేసుకున్నవి:**

26 కిలోల ఎండు గంజాయిఫోర్డ్ ఫిగో కారు (ఓడి 02 పి 7844)రెండు బైకులు (ఏపీ 09 సిటి 2554, టీఎస్ 13 ఈక్యూ 3772)నాలుగు సెల్ ఫోన్లుపోలీసుల హెచ్చరిక - యువతకు సూచనలు:సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ, గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయి. ఇవి వినియోగించడం, విక్రయించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం. అని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు మరియు స్నేహితుల నెట్‌వర్క్‌ను గమనించి, ఇలాంటి మార్గాల్లో నడవకుండా చూడటంలో తమ బాధ్యతను నిర్వర్తించాలి. అని ఆయన అన్నారు.

**చట్టానికి సహకరించండి:** తెలంగాణ మాదకద్రవ్య నియంత్రణ విభాగం అందించిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 6969 కు గంజాయి విక్రయం, రవాణాపై సమాచారం అందించవచ్చు. తప్పు మార్గాలను వీడి, మంచి భవిష్యత్తు కోసం కృషి చేయడం యువత బాధ్యత. అంటూ సీఐ శ్రీనాథ్ యువతకు సందేశం ఇచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో డీఐ గంగాధర్, ఎస్ఓటీ సీఐ శ్యాంసుందర్, ఎస్ఐలు హారిక, పరశురాం, దశరథ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆర్థిక సంక్షోభం

### రాబోతుందంటూ కేంద్రమంత్రి హెచ్చరిక

● కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కిషన్ రెడ్డి మండిపాటు ● ప్రస్తుత పరిస్థితుల్లో హామీలను అమలు చేసే పరిస్థితి కూడా లేదన్న కేంద్రమంత్రి ● ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని వ్యాఖ్య



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో ఆర్థిక సంక్షోభం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బీజేపీ సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఏడాది పాలన ప్రజావ్యతిరేక పాలన అని, దీనిని నిరసిస్తూ 6 అబద్ధాలు, 66 మోసాలు పేరుతో బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హామీలు అమలు చేసే పరిస్థితి కూడా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, మహిళలకు తులం బంగారం, నిరుద్యోగ భృతి తదితర ఏ హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు కనీసం వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థికస్థితి ఉందన్నారు.

## శ్రీ విష్ణు, శివాలయంలో ప్రత్యేక పూజలు

● భక్తుల సమక్షంలో అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్, (డిసెంబర్ 07): మూడు చింతల పల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని పురాతన అక్కన్న, మాదన్న కాలంనాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివారి ప్రత్యేక పూజలు మరియు అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామానికి చెందిన బత్తిని శంకర్ గౌడ్, రేణుక దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందారు. అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆహ్లాదంగా గడిపారు. అన్నదానం చేసిన బత్తిని శంకర్ గౌడ్ దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ పుణ్య కార్యక్రమం ద్వారా బత్తిని శంకర్ గౌడ్ దంపతులు భక్తుల ప్రశంసలు పొందడమే కాకుండా, సాంప్రదాయ సేవా చింతనకు ఉజ్వల ఉదాహరణగా నిలిచారు.

# నా ప్రజాసేవ... నేడు ఉపాధి బాట

▶▶ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీలో మాజీ సర్పంచ్ ▶▶ నాణ్యత ప్రమాణాలతో అందించేందుకు కృషి చేస్తా..
▶▶ మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి ▶▶ కొందుర్గులో శ్రీ సరస్వతి నాచురల్ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం


స్వయంగా అల్లంవెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న మాజీ సర్పంచ్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07) : ప్రజా సేవలోనే కాదు... ఉపాది పొందుతూ... నాణ్యమైన ఉత్పత్తులు సరాఫరా చేయాలన్న సంకల్పంతో మాజీ సర్పంచ్ అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసుకుని ఉపాది పొందుతుంది. ఐదేళ్ళపాటు ప్రజా సేవలో తనకంటూ ఒక ప్రత్యేకత సాధించుకున్న మాజీ సర్పంచి... వ్యాపార రంగంలో రాణించాలని సబ్సిడి రుణంతో ముందడుగు వేస్తోంది.. ఆమే ఎవరో కాదు.. పర్వతాపూర్ గ్రామ పంచాయితి తాజా మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి వెంకటేష్..

కొందుర్గులో తయారీ యూనిట్

కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన దర్గ సరస్వతి వెంకటేష్ తాజా మాజీ సర్పంచ్. మహిళ రిజర్వేషన్‌లో బాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గ్రామస్తుల ఆశీర్వాదంతో ఐదేళ్ళపాటు ప్రజా సేవకు అంకితమైనా నేడు ఉపాది మార్గం వైపు ప్రయాణిస్తున్నారు. కొందుర్గు మండల కేంద్రంలో శ్రీ సరస్వతి న్యాచురల్ అల్లంవెల్లుల్లి పేస్ట్‌పేరిట తయారీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారు. స్వచ్ఛమైన నాణ్యమైన అల్లంవెల్లుల్లి పేస్ట్‌ను అందించేందుకు కృషి చేయనున్నట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. మార్కెట్‌లో ఎన్నో రకాల కల్తి ఆహార పదార్థాలు సరాఫరా అవుతుంటే ప్రజల ఆరోగ్యం గాలిలో పెట్టిన దీపంలో ఉందని మనవంతు సేవగా న్యాచురల్ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి ప్రజలకు అంది ఇవ్వాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నాడు గ్రామస్తుల ఆశీర్వాదం తెలిపితే సర్పంచ్ ఎన్నికయ్యారు. నేడు ప్రజలు ఆశీర్వదిస్తే వ్యాపార రంగంలో సైతం రాణించి ఉపాది పొందుతానని అంటుంది. అవసరమైతే నాతో పాటు మహిళా లోకానికి మర్గదర్శకంగా నిలుస్తానని ఆమే వివరిస్తుంది.

10 లక్షల లోన్‌తో యూనిట్ ఏర్పాటు

కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి న్యాచురల్ అల్లవెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాన్ని పిఎం ఎఫ్ఎంఈ లో బాగంగా 10 లక్షల రుణం పొంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెలవారీ కిస్తుగా సబ్సిడిని పొందుతూ... రుణం మొత్తం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజల అవసరాలకనుగుణంగా తయారు కేంద్రంలో సరఫరా ఉంటుందని కల్తి జరగకుండా నాణ్యమైన పేస్ట్ అందించడానికి తాము సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.



కొందుర్గులో సబ్సిడితో ఏర్పాటు చేసిన అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం


శుభ్రం చేస్తున్న మెటీరియల్


అల్లంవెల్లుల్లిని వాటర్‌తో కడుగుతున్న దృశ్యం

### ఉపాది పొంది ఆదర్శంగా నిలవాలని
### మాజీ సర్పంచ్ దర్గ సరస్వతి వెంకటేష్



గ్రామస్తులు నాపై నమ్మకంతో ప్రజా సేవకు అవకాశం కల్పించాడు నేడు అదే తరహాలో వ్యాపార రంగంలో నా వెన్ను దన్నుగా నిలవాలని కోరుకుంటున్నాను. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. అందులో ఒక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉపాది పొందుతున్నాను. కల్తి అల్లం వెల్లుల్లి పేస్ట్ రోజు రోజుకు పెట్టరేగిపోతున్నా.. తరణంలో నాణ్యమైన పేస్ట్ అందించాలన్న ఉద్దేశంతోనే తయారు కేంద్రం వైపు మొగ్గ చూపాను. మండల ప్రజల ఆశీర్వదిస్తే మరింత రాణించేందుకు అవకాశం ఉంటుందని బావిస్తున్నాను.

## కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా అజయ్ కుమార్ యాదవ్

ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామకపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : కాంగ్రెస్ పార్టీ సేవాదల్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాద్యక్షుడిగా మండలంలోని ఆగపల్లి గ్రామానికి చెందిన బద్దుల అజయ్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి, సేవాదల్ రాష్ట్ర ఉపాద్యక్షుడు మంఖాల దాస్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదల్ జిల్లా మాజీ అద్యక్షుడు లిక్కి వెంకట్ రెడ్డి, కాయల శ్రీనివాస్ రెడ్డి, సేవాదల్ నియోజకవర్గ అద్యక్షుడు శ్యామ్ సుందర్, నాయకులు ఆనంద్, లింగం, శ్రీధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అందరికీ న్యాయం జరుగుతుంది

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 07) : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని, అదేవిధంగా మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల పట్ల కూడా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మున్సిపల్ కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, జీతాల పెంపు, పనివేళల నిర్వహణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపాలిటీలో 120 మంది కాంట్రాక్టు కార్మికులు పారిశుద్ధ్య పనిచేస్తున్నట్లు అందరికీ సరైన జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలు విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

జిల్లా కబడ్డీ ఛైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (డిసెంబరు 7) గెలుపోటములను సమానంగా స్వీకరించాలని రంగారెడ్డి జిల్లా కబడ్డీ ఛైర్మన్ మద్ది కరుణాకర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం రాత్రి సరుర్‌నగర్ స్టేడియంలో కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడాలవల్ల శారీరక ,మానసికంగా వృద్ధి చెందుతుందని తెలిపారు.క్రీడల వలన స్నేహ భావం ఏర్పడుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, రవి, లింగం, గోపాల్ ,భాష శ్రీను,రాజు, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 07): ఆపదలో ఆదుకునే ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని అగర్ మియాగూడ గ్రామానికి చెందిన అందె బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైనా చికిత్స చేయించుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అర్జీ పెటుకున్నారు. మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేంవత్‌రెడ్డి ఆధ్వర్యంలో విడుదలైన రిలీఫ్ పండ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే సబితారెడ్డి చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అందె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పనులను త్వరగా ప్రారంభించాలి...



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 7): మణికొండ మున్సిపల్‌లోని అల్కాపురి టౌన్‌షిప్‌లో ఉన్న మహత్మగాంధీ పార్కులో ప్రజల సౌకర్యార్థం బాత్రూమ్స్ కట్టడానికి 18 నెలల క్రితం కౌన్సిలర్ ఆలస్యం నవీన్‌కుమార్ కౌన్సిల్‌లో ప్రతిపాధించగా శాంక్ష న్ అయినప్పటికి పనులు మొదలు పెట్టడం లేదని మున్సిపల్ అధికారులను అడగడంతో టెక్నికల్ సమస్యల వల్ల జాప్యం జరిగిందని తెలిపారు. దీంతో మున్సిపల్ కమిషనర్ కలిసి అడగగా త్వరలో టెండర్స్ పిలిచి పనులను ప్రారంభిస్తామని అన్నారని నవీన్‌కుమార్ తెలిపారు.

## హరీష్‌రావును కలిసిన నాయకులు..



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7): మణికొండ మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్ నవీన్, నాయకులు షేక్ ఆరిఫ్, నాయుడు శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు హరీష్‌రావును కలిసి పార్టీ కార్యాకలాపాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహేశ్వరంలో సిఎం కప్ పోటీలు : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (డిసెంబరు 7): మహేశ్వరం మండల కేంద్రం గడికోటలో సిఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శైలజారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ..మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయితిలలో గల యువజన సంఘుల సభ్యులు పాఠశాల ,విద్యార్థులు కళాశాల విద్యార్థులు మండల స్థాయి సిఎం కప్ పోటీలలో విజయవంతం చేయాలని తెలిపారు.ఈ నెల 10 నుండి 11తేది వరకు పోటీలను నిర్వహిస్తున్నమని అన్నారు.నిర్వహించు క్రీడాలు కబడ్డీ బాలుర,బాలికలు,ఖోఖో బాలురు బాలికలు,వాలీబాల్ బాలురుబాలికలు, అథ్లెటిక్స్ ,యోగా తదితరులు క్రీడాలు.ఏదైన సమస్యలు ఉంటే కె బాస్కర్ నెంబరు 94400007206 సంప్రదించాలి

# భోగారం హోలిమేరీ ఇన్స్టిట్యూట్ సమీపంలో

# గంజాయి పట్టివేత

- పక్కా సమాచారంతో కీసర పోలీసుల దాడి – గంజాయి దందా భగ్నం
- 17మంది యువకులు అరెస్ట్, కిలో 90గ్రాముల సీజ్
- బీహర్, ఒడిషా నుండి అక్రమంగా దిగుబడి 10గ్రాముల ప్యాకెట్లతో రూ.600– 800లకు విక్రయం
- పోలీసుల అదుపులో 17మంది యువకులు
- గంజాయి అమ్మిన, కోనుగోళ్లు చేసిన క్రిమినల్ కేసులేనని హెచ్చరించిన కీసర సిఐ వెంకటయ్య




కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): గంజాయి విక్రయిస్తున్న ఓ ముఠాను కీసర పోలీసులు చాకచక్యంగా పట్టుకొని వారి దందాకు చెక్ పెట్టగలిగారు. కీసర మండలంలోని భోగారం గ్రామ హోలీ మేరీ ఇన్స్టిట్యూషన్స్ సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి ప్యాకెట్ల అమ్మకాలు కోంతకాలంగా జోరుగా జరుగుతున్నాయన్ని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, సైబర్ క్రైమ్స్పై ఇప్పటికే ప్రజల్లో అవగాహన కల్పించే పనిలో ఉండగ దీంట్లో భాగంగా కీసర పోలీసులు సైతం సమయంను కేటాయిస్తూ ప్రజల్లో, పాఠశాల్లో విధ్యార్థులకు సైతం వాటిపై అవగాహన కల్పిస్తువస్తున్నారు. కాగా భోగారం హోలిమేరీ ఇన్స్టూషన్స్ సమీపంలో ఓ మూఠా చిన్న ప్యాకేట్ల ద్వారా గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచరం మేరకు ఓ నిఘా బృందంను ఏర్పాటు చేసింది.

**17మంది యువకులు అరెస్ట్, కిలో 90గ్రాముల సీజ్.....**

టిఎస్ఎన్ఎబి (తెలంగాణ రాష్ట్ర నిషేధ ఉల్లంఘన బృందం), కీసర పోలీస్ సిఐ వెంకటయ్య పోలీస్ బృందం సంయుక్తంగా భోగారం గ్రామ హోలిమేరి ఇన్స్టూషన్స్ కళాశాల సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలు జరుపుతున్న గంజాయి విక్ర యదారులపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. శనివారం జరిపిన ఈ దాడిలో 17మంది నిందితులను పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. కాగా వారిలో సమీర్ కుమార్ సిన్హా (ఎ2), బిష్ణు ప్రధాన్ విష్ణు (ఎ1), ఆకుల కిశోర్ (ఎ3) లను అదుపులోకి తీసుకున్నారు. వీరు బీహార్ మరియు ఒడిషా రాష్ట్రాల నుండి గంజాయిని అక్రమంగా తెచ్చి, చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి 10 గ్రాములకు రూ.600–800 ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**విచారణలో తేలిన వివరాలు...** సమీర్ కుమార్ స్థానికంగా కీసర మండలంలో ఉన్న మద్దం సుందర్ (నంది నగర్ కాలనీ, కీసర), బండారి సాయి కుమార్ (నర్సంపల్లి గ్రామం), అమీర్ (నర్సంపల్లి గ్రామం), వినయ్ (తిమ్మాయిపల్లి), అమ్ముల కళ్యాణ్ (పోస్ట్ ఆఫీస్ దగ్గర), బాలు (తిమ్మాయిపల్లి), పోగో సేమ్ అలియాస్ కొమిరి సాంబ (భోగారం గ్రామం), గుంజా రాజేష్ (కీసర), వేముల ప్రభు (గాంధీ నగర్ కాలనీ, ఓల్డ్ రైస్ మిల్, కీసర), ముద్దంగల సురేష్ (సిద్దార్థ స్కూల్ దగ్గర, కీసర), దండుగుల రాజేష్ (స్నేహ కాలనీ, కీసర), తోకటి పరమేశం (తిమ్మాయిపల్లి) లకు గంజాయిని విక్రయిస్తున్నట్లు తేలింది. ఈ దాడిలో పోలీసులు నిందితుల వద్ద నుండి 1 కిలో 90 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, మూడు ద్విచక్ర వాహనాలు, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

### గంజాయి క్రయవిక్రయాలపై గట్టీ నిఘాను ఏర్పాటు చేశాం.... కీసర సిఐ వెంకటయ్య




గంజాయి నియంత్రణపై కీసర మండలంలో గట్టీని ఏర్పాటు చేసినట్లు కీసర సిఐ వెంకటయ్య తెలిపారు. డ్రగ్స్పై ప్రజల్లో అవగాహన కల్పిస్తునే నియంత్రణకు సైతం కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి త్రాగడం, రవాణా చేయడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం చట్టరీత్యా నేరమని గుర్తుచేశారు. యువత ఈ అవాంఛనీయ అలవాట్ల నుండి దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో ఎక్కడ గంజాయి వంటి అక్రమ కార్యకలాపాల జరిపిన స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే, తక్షణమే చర్యలు తీసుకుంటామని కీసర సిఐ వెంకటయ్య తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీలతో ఆగం పట్టించిన కాంగ్రెస్

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో నిరసనగా బిజెపి బైక్ ర్యాలీ
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్ రావు
- ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రహ్లద్ రావు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): ఆరు గ్యారంటీలు అని ప్రజలను నమ్మబలికి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజలను నట్టేట ముంచిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లద్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆరోపించారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం నుంచి పరిగి అసెంబ్లీ కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ ఏడాది


ర్యాలీలో మాట్లాడుతున్న వెన్న ఈశ్వరప్ప

పాలనలో ఆరు గ్యారంటీలు అరవై ఆరు మోసాలకు నిరసనగా రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామి రెడ్డి, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రాంచౌహాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్ పల్లి అంజిలయ్య లతో కలిసి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపట్టిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపరచటం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంతం, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, నాయకులు చంద్రలింగం, హన్మంతు, గుడాల వెంకటేష్, నర్సింహా రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ చెరువు ఆయకట్టు సాగుకు తైబందు ఖరారు



బొంరాస్పేట్, డిసెంబరు 7 (మేజర్న్యూస్): బొంరాస్పేట్ మండల పరిధిలోని మెట్లకుంట ఎల్లమ్మ చెరువు కింద ఆయకట్టు సాగుకు రైతులు తీర్మానంతో తైబందు ఖరారు చేశారు. యాసంగి పంటలకు నీటి విడుదల కోసం శనివారం రైతులు సమావేశయ్యారు. చెరువు కింద 165కరాల్లో పంటలు సాగు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు తీర్మాన పత్రాన్ని ఇరిగేషన్ డీఈ కిరణ్కుమార్కు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ నర్సిములునాయుడు, సీనియర్ నాయకులు రమణారెడ్డి, వీఎస్ఎస్ మాజీ చైర్మన్ మల్లేశంనాయుడు, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు షావుకారి చిన్న సత్తయ్య, నాయకులు కె.క్రిష్ణయ్య, ఇ.రామయ్య, మాజీ సర్పంచ్ నారాయణ, పి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న గుడాల వెంకటేష్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ కమిటీకి శనివారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రకాష్, రావిచందర్, కశయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కిషన్ రావు పదవీ విరమణ




యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): మండలం పరిధిలోని జుంటుపల్లి ఈ జుంటిగిరిపై స్వయంభుగా వెలసిన శ్రీరాముని ఆలయమే శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం పవిత్ర పుణ్యక్షేత్రంగా వెలసిన దేవాలయంలో అర్చకులుగా సేవలు చేస్తున్న పూజరి కిషన్ రావు పదవీ విరమణ సన్మాన మహోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ... నిత్యం భక్తులకు అందుబాటులో ఉండి స్వామివారి దీవెనలను భక్తులకు అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని,శేష జీవితం ఆనందంగా గడపాలని వారి యొక్క సేవలు కొనసాగించుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 51 సవంత్సరాలు భక్తులకు విశేష సేవలు చేస్తూ పూజరిగా విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి,అలాయ చైర్మన్ చేర్మెన్ హన్మంత్ రావు,ఈవో రాజేందర్ రెడ్డి, ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, వివిధ గ్రామాలలో చెందిన భక్తులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్పై అవగాహన సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ పై పంచాయతీ సెక్రటరీలు మరియు మున్సిపల్ వార్డు అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు. ఈ మేరకు శనివారం రోజున మేడ్చల్ కలెక్టరేట్ లో ఈ–మొబైల్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి సుమారు 50 దరఖాస్తులను పరిశీలించేలా లక్ష్యాలను నిర్దేశించడం ద్వారా పథకం అమలులో వేగం, సమర్థతను పెంచాలని సూచించారు. సమావేశంలో నోడల్ అధికారి వై. శ్రీనివాస మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హౌసింగ్ డీసీఈలు, ఏఈలు, ఈ–జిల్లా మేనేజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పథక అమలులో పారదర్శకతను పెంపొందించడం ముఖ్య లక్ష్యంగా నిర్ణయించారు.



# యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడికి కాంగ్రెస్ అగ్రనేతల అభినందనలు

## దళపతిగౌడ్‌ను సత్కరించి అభినందించిన సిడబ్లుసి, ఏఐసిసి నేతలు, టిపిసిసి చీఫ్, పలువురు నేతలు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన గాదెమోని దళపతిగౌడ్ ఇటీవల వెలువడ్డ యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులుగా ఎన్నికైన విషయం విధితమే. ఈ మేరకు దళపతిగౌడ్‌ను సత్కరించి అభినందించినవారిలో సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచారకమిటి చైర్మన్, ఆలిండియా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి మధుయాష్కిగౌడ్, తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేనారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పందుల వెంకటయ్యగౌడ్, రేణురెడ్డి, ఇర్విన్ హనుమాన్ దేవాలయకమిటి చైర్మన్ పగుడాల వెంకటయ్య తదితరులు ఉన్నట్లు యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పధకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి స్థానిక ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థుల గెలుపులో యువజన కాంగ్రెస్ ముందుండి కృషిచేయాలని కాంగ్రెస్ అగ్రనేతలంతా సూచించినట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ అగ్రనేతలను కలిసినవారిలో కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి ఉపాధ్యక్షులు ఎనమల్ల గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌తో పాటు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దారెడ్డి అభినవ్‌రెడ్డి, కార్యదర్శి రాపోతు అనిల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉడుతల నందీశ్వర్‌గౌడ్, గౌని సురేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు మహ్మద్ బాబా, ఆమనగల్లు మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, కడ్తాల్ మండల ఉపాధ్యక్షులు వినోద్‌నాయక్, వెల్దండ ఉపాధ్యక్షులు మహేష్, తదితరులు ఉన్నట్లు మామిడి శివ తెలిపారు.

# ఛలో సరూర్ నగర్




షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07 ) :షాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లంబాడి కిరణ్ మాట్లాడుతూ%ౕ %తెలంగాణ రాష్ట్ర ప్రజలను అబద్ధపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల మీద భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభకి షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బయలుదేరటం జరిగింది, కార్యక్రమంలో సతీష్ రెడ్డి,కూతురు మహేందర్,పొన్న రాజీవ్ రెడ్డి,కృష్ణ చారి, విటాలయ్య,రవి చారి,మహేందర్,అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితులున్నారు.

## విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 7) :గీతా జయంతి సందర్భంగా శ్రీ శ్రీ కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ ఉమ్మంతల మహేశ్వర్ అధ్యక్షతన కేశంపేట్ మండల స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు కేశంపేట గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది ఈ పోటీ ప్రాథమిక మరియు ఉన్నత స్థాయిలలో నిర్వహించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో భగవద్గీత 12వ అధ్యాయం భక్తియోగం లోని మొదటి పది శ్లోకాలు, ఉన్నత స్థాయిలో పూర్తి అధ్యాయం 20 శ్లోకాలు కంఠస్థం చేయవలసి ఉండగా... ప్రాథమిక స్థాయి నుంచి మొత్తం 23 మంది విద్యార్థులు, ఉన్నత స్థాయిలో మొత్తం 21 మంది విద్యార్థుల చొప్పున, మొత్తం 44 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఏడుగురు పరిశీలకులు న్యాయ నిర్ణయం చేయడం జరిగింది. కేశంపేట గ్రామ మాజీ సర్పంచ్ తలసాని వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ అమృతమ్మ ,దేవాలయ కమిటీ సభ్యులు మఠం శేఖరయ్య , తలసాని సుదర్శన్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, రవీందర్,గీతా ప్రచార సమితి కార్యకర్తలు బోధ రంగదాస్ , వేంకటేశ్ ,గుబ్బ చంద్రశేఖర్, పల్నాటి కృష్ణయ్య , అయ్యప్ప రెడ్డి, లట్టుపల్లి హరికిషన్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి, బూత్కూరు ప్రతాపరెడ్డి , రాష్ట్ర అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ,పాలాది ఆంజనేయులు,పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో ప్రథమ బహుమతి – ఆసియా బేగం(ఆదర్శ విద్యాలయం కేశంపేట), ద్వితీయ బహుమతి –వి. తేజశ్రీ(ఆదర్శ విద్యాలయం కేశంపేట), తృతీయ బహుమతి–కె. నిక్షిత,(ఆదర్శ విద్యాలయం కేశంపేట)ప్రోత్సాహక బహుమతి కె. లిఖిత(ఆర్.వి. స్కూల్ కొత్తపేట) ఉన్నత స్థాయిలో ప్రథమ బహుమతి – వర్షిణి(ఆదర్శ విద్యాలయం కేశంపేట), ద్వితీయ బహుమతి– శ్రీవర్ష(ఆదర్శ విద్యాలయం కేశంపేట), తృతీయ బహుమతి–ప్రీతి(గ్లోబల్ హైస్కూల్ కేశంపేట) బహుమతులు తీసుకున్నారు.

# సమస్యలు లేకుంటే నిర్బంధాలెందుకు?

- మంచాల కస్తూర్బా గాంధీ వసతి గృహం సందర్శనకు ప్రయత్నం
- అనుమతి పేరుతో అడ్డుకోవడం విడ్డూరం
- బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తా
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానీ పాషా
- రాష్ట్ర నాయకులు నూతనగంటి శేఖర్



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : బీఆర్ఎస్ తలపెట్టిన గురుకుల బాటను కాంగ్రెస్ సర్కార్ అడుగడుగునా అడ్డుకుంటున్నది. పేద విద్యార్థుల సమస్యలు తెలుసుకోనివ్వకుండా నిబంధనల పేరిట ఆటంకాలు సృష్టిస్తున్నది. శనివారం మడల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల(గురుకుల) సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రీనాథ్ గుప్తాతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ జానీ పాషా, రాష్ట్ర నాయకులు నూతనగంటి శేఖర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలను హాస్టల్ సిబ్బంది అడ్డుకున్నారు. హాస్టల్ సిబ్బందికి బీఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. గురుకులాల్లో ఏ సమస్య లేకుంటే మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటున్నారంటూ సిబ్బందిని ప్రశ్నించారు. లోపలికి రావడానికి అనుమతి లేదని సిబ్బంది చెప్పడంతో గేటు ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ గుప్తా మాట్లాడుతూ.. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. లోపల అంతా బాగుంటే అనుమతి ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్‌కు పాలన చేతకాక ఉపాధ్యాయులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నదని, విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు గేటు దగ్గర కాపలా పెట్టడం దారుణమని మండిపడ్డారు. సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం తమను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యే వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్ యాదవ్, చింతకింది వీరేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రశాంత్ యాదవ్, నాయకులు పున్నం రాము, అమర్ రెడ్డి, పొలమోని శ్రీకాంత్, రావుల ప్రవీణ్, శ్రీకాంత్, పల్లాటి వినయ్, అశోక్, ప్రసాద్, శివ, శశి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 07): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైనా చికిత్స చేయించుకుని ప్రభుత్వం ద్వారా అందించే సీఎం రిలీఫ్ పండ్‌కు అర్జీలు పెట్టుకున్న వారికి విడుదలైనా చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అందించారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జయేందర్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్,నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, డీసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, రామకృష్ణారెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, దేవేందర్, మేఘనాథ్‌రెడ్డి,బర్కం వెంకటేష్, తాళ్ల కార్తిక్, కొండల్‌రెడ్డి, దేవిలాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యాచారం మండలం అధ్యక్షులుగా పూజారి రాకేష్ కుమార్ నియామకం



యాచారం, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 7): శనివారం రోజు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ఆదేశాల మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యాచారం మండలం అధ్యక్షులుగా పూజారి రాకేష్ కుమార్ కు నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ముఖ్య లక్ష్యంగా సేవాదళ్ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.బ్రిటిష్ వలస పాలకులను తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన సంస్థలలో ముఖ్యమైన సంస్థ సేవాదళ్ అని, అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ను బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సేవాదళ్ కార్యకర్తలు వారధిల పని చేయాలన్నారు.ఈ సందర్భంగా పూజారి రాకేష్ కుమార్ మాట్లాడుతూ.. తన మీద నమ్మకం తో యాచారం మండలం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గా నియమిం చినందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞత భావంతో పనిచేస్తానని, పార్టి అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు, రాష్ట్ర కార్యదర్శి కాయల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నర్సింహా, గులాం అక్బర్,కాంగ్రెస్ పార్టీ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి బాసాని బుచ్చిరెడ్డి , సేవాదళ్ జిల్లా మాజీ అధ్యక్షులు లిక్కి వెంకట్ రెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్ సుందర్ గున్గల్ గ్రామ మాజీ ఎంపీటీసీ కాశమల్ల యాదయ్య , బుర్కి అశోక్ , యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొట్టం మహేష్, ఆనంద్, బట్టు శ్రీనివాస్ , తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరువ చేయాలి

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్‌ను కలిసిన
మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):యువజన కాంగ్రెస్ మూడు చింతల పల్లి మండల అధ్యక్షుడిగా ర్యాకల శ్రీకాంత్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా శనివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "యువత పార్టీలో మరింత కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలి. పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లే విధంగా యువత ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, తూము వేణుగోపాల్, ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్, జె. ర్రిపోతుల నరసింహులు, వంగ భూపాల్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, రాంపల్లి హరిబాబు, మేడిపల్లి బాలరాజ్, శ్రీకాంత్ గౌడ్, మేడిపల్లి లచ్చయ్య, మేడిపల్లి రాజు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిని అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. "పార్టీకి యువ శక్తి అవసరం, యువత చైతన్యంతో కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు సాగుతుంది" అని నాయకులు తెలిపారు.

# జుంటుపల్లి శ్రీరామచంద్రుడి సేవతో కిషన్ రావు జన్మధన్యం

● ఘనంగా పదవి విరమణ సన్మాన
మహోత్సవం తరలివచ్చిన భక్తులు



యాలాల మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07): మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దట్టమైన అడవి ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీరాముని సేవతో ఆలయ అర్చకులు కిషన్ రావు జన్మ ధన్యమైందని పలువురు భక్తులు నేతలు అన్నారు. ఆలయంలో ప్రధాన అర్చకునిగా సేవలు చేస్తున్న పూజరి కిషన్ రావు పదవీ విరమణ సన్మాన మహోత్సవం శనివారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ఇద్దరు ప్రధాన అర్చకులు, కిషన్ రావు, వదిరాజ్ జోషి మాట్లాడుతూ... మంచి మనసు కల్మషంలేని వ్యక్తిత్వం ఎన్నో సంవత్సరాలు జుంటుపల్లిశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ప్రధాన అర్చకులుగా పూజలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొంది పదవి విరమణ పొందుతున్న కిషన్ రావు ఆత్మీయ పలకరింపుతో పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ,ఈకార్యక్రమంలో భజన మండలి భక్తులు సేవకులు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఘనంగా పదవి విరమణ మహోత్సవంలో పాల్గొని వారి సేవలను గుర్తుచేస్తూ పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో సుదర్శన్ గౌడ్,బొడ్డు లక్ష్మప్ప,ఉద్దెరి బాబు,ప్రకాష్ గౌడ్, దేవాల యంలో అన్నదానం నిర్వహించిన మద్దూరు నాగిరెడ్డి,ఉద్దెరి చంద్రప్ప, రాందాస్, అనంతప్ప, జుంటుపల్లి ఆనంద్, బొడ్డు లక్ష్మప్ప, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో వ్యక్తిత్వ వికాసం – విజయం వైపు ప్రతి అడుగు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.టి. రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,07):శ్రీ స్వామినారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్, బండ్లగూడలో గురుకుల ఒలింపిక్స్ (గో2024) గ్రాండ్ ఫినాలే శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శిస్తూ విజేతలుగా నిలిచారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రఘు నాథ స్వామి మాట్లాడుతూ... "క్రీడలు సహనం, ధైర్యం, మరియు ప్రతికూలత లను అధిగమించే తత్వాన్ని నేర్పుతాయి. ఓటమి కూడా విజయం వైపు దారి చూపే మెట్టుగా గుర్తించాలి. నిజమైన విజయం ప్రతి ఆటలో నేర్చుకునే పాఠంలోనే ఉంటుంది," అని విద్యార్థులకు స్ఫూర్తి నింపారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, "సరైన ఆహారం, క్రీడలు, యోగ వంటి వ్యాయామాలు, మరియు సరిపడ నిద్ర ఆరోగ్యానికి ముఖ్యమైనవి" అని తెలియజేశారు. స్కూల్ సిబ్బందిని అభినందిస్తూ, "విద్యార్థుల క్రీడా శక్తి, పట్టుదల, మరియు క్రమశిక్షణ స్కూల్ యొక్క గొప్ప సాధన" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తూ, వారికి విజయం వైపు మరింత ప్రేరణగా నిలిచింది.

# ప్రజా పాలన కళాయాత్రతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,07):
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024"లో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో "తెలంగాణ సాంస్కృతిక సారథి" కళాకారుల రెండు బృందాలు శనివారం "ప్రజా పాలన కళాయాత్ర" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్, మల్కాజ్గిరి మండలం అమ్ముగూడ జీహెచ్ఎంసీ పరిసర ప్రాంతాలు, ఉప్పల్ మండలంలోని రామంతాపూర్ మరియు హబ్సిగూడ జీహెచ్ ఎంసీ పరిసర ప్రాంతాల్లో పాటల రూపంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేపట్టారు. కళాకారులు తమ పాటల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రాధాన్యత, వాటి ప్రయోజనాలు, మరియు ప్రజల జీవితాల్లో అవి తీసుకువచ్చిన మార్పుల గురించి వివరించారు. ప్రత్యేకంగా, సంక్షేమ పథకాల ద్వారా సామాజిక మరియు ఆర్థిక స్థాయిలు ఎలా మెరుగుపడ్డాయో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రజలలో చైతన్యం నింపడంతో పాటు ప్రభుత్వ పథకాల గురించి మరింత అవగాహన కల్పించింది. ప్రజల నుండి మంచి




స్పందన వచ్చింది. "ప్రజా పాలన కళాయాత్ర" ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి.

# విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

● సర్వోదయ మిత్రమండలి ట్రస్టు సభ్యులు కన్నె అశోక్



సైకిళ్ళను పంపిణీ చేస్తున్న దృశ్యం

వికారాబాద్ ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): ప్రతి విద్యార్థి చదువుకునేందుకు ఇబ్బందులు పడవద్దనే ఉదేశ్యంతో విద్యార్థినీలకు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని సర్వోదయ మిత్ర మండలి ట్రస్టు సభ్యులు కన్నె అశోక్ తెలిపారు. శనివారం వికారాబాద్ మండలం గొట్టిముక్కల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీలకు సర్వోదయ మిత్ర మండలి ట్రస్టు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..., జిల్లా పరిషత్ హై స్కూల్ యాజమాన్యం తమ పాఠశాల బాలికలకు సైకిళ్లను సమకూర్చినచో బాలికలలో శారీరక ఆరోగ్యంతో పాటు ఆత్మస్థైర్యం కూడా పెరుగుతుందని ఒక మంచి ప్రతిపాదన చేశారని, పాఠశాల యాజమాన్యం అభ్యర్థన మేరకు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఫ్రైడ్, రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ సంస్థలు కలిసి పాఠశాల బాలికల కోసం ఏడు సైకిళ్లను పంపించారని చెప్పారు. ఈ సైకిళ్లను పాఠశాల బాలికలకు అందించామన్నారు. సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ యాజమాన్యానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారిని సంప్రదించి పాఠశాల అభ్యర్థనను కార్యరూపం దాల్చేలా చేసి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేసిన సర్వోదయ మిత్ర మండలి ట్రస్ట్ వారికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు వేమారెడ్డి, రతన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం..



విరాళం అందిస్తున్న గుడాల వెంకటేష్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): ఆలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ కమిటీకి శనివారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రకాష్, రావిచందర్, కశయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్‌తో భరోసా



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, డిసెంబరు 7 (మేజర్ న్యూస్):
అనారోగ్య సమస్యలతో బాధపడే పేద ప్రజలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన ఎం.వెంకటేశ్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌ను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, నాయకులు దస్తప్ప, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, తహశీల్దార్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్‌ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును,వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, ఎంపిఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సుధీర్,సిరాజుద్దీన్ హౌసింగ్ పి ఈ. మహమ్మద్ ఖలీముద్దీన్, సయ్యద్ మొక్రంబాబా డిఇలు, సాజిద్, ఎం. చందర్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి దారుణ గతి పట్టింది

● మార్పు అంటే ఇదేనా..?

● రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్



సమావేశంలో మాట్లాడుతున్న రాజా వరప్రసాద్ రావు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 07) : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చి తెలంగాణ తల్లికి దారుణ గతి పట్టించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు అంటే ఇదేనా అంటూ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు మండిపడ్డారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని నిరుపేద మహిళా రైతు వ్యవసాయ పొలంలోకి వెళ్తున్నట్లు రూపొందించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే చెల్లిందని అన్నారు. తెలంగాణ తల్లికి కిరీటీలు, బంగారు గొలుసులు, పట్టుచీర ఉంటే తప్పేంటని, మీ కుటుంబ సభ్యులు అలాంటి ఆడంబరాలు లేకుండా తిరుగుతున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ పార్టీ తయారు చేసిందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. కవులు, కళాకారులు, మేధావులు కలిసి అద్భుతమైన ఆలోచనలతో రూపొందించుకున్న రూపమే తెలంగాణ తల్లి విగ్రహంగా ఏర్పాటైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని, దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని తెలిపారు. 850 ఏళ్ల నాటి ఏకశిలా తోరణాన్ని రాజముద్రగా తీసుకుంటే దానిపై సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమన్నారు. రాచరిక చిహ్నాలు ఉండనీయమని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి ఆగస్టు 15, జనవరి 26న జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎర్రకోట రాచరిక చిహ్నం కాదా..?, ఉస్మానియా ఆసుపత్రి, చార్మినార్ వంటివి రాచరిక చిహ్నాలు కావా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మీద కక్షతో ఆయన ఏర్పాటు చేసిన ఆనవాళ్లను తుడిచేస్తాననడం ఎంత వరకు సమంజసమన్నారు. మీకు దమ్ముంటే రాష్ట్ర వృక్షం జమ్మి చెట్టు, రాష్ట్ర పక్షి పాలపిట్టను మార్చండి చూస్తామంటూ హెచ్చరించారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందని తెలిపారు. నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని నిరుపేద రైతుగా చూపించే కుట్ర జరుగుతుందన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం మార్చేటప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మేధావులు, కవులు, కళాకారుల అభిప్రాయాలు తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై అఖిలపక్షంతో ఎందుకు చర్చించలేదన్నారు. పేదలకు అందుతున్న సంక్షేమాలను ఎగ్గొట్టడంలో కాంగ్రెస్ పార్టీ నెంబర్ వన్‌గా నిలుస్తుందని, ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతున్న అభ్యంతరకర వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండు అశోక్, శీలం శ్రీకాంత్, నర్రి శ్రీనివాస్, రాజశేఖర్, శివరాజ్‌లు పాల్గొన్నారు.

# పోలీసు అకాడమీని సందర్శించిన డీజీపీ జితేందర్

● ప్రీ ప్రమోషనల్ ట్రైనీలతో సమావేశమైన డీజీపీ

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : సమాజ హితం పని చేసే ప్రతి ఒక్క పోలీసు ప్రజలతో మమేకం కావాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రీప్రమోషనల్ ట్రైనీలకు సూచించారు. ఈ మేరకు పోలీసు అధికారులు నిరంతరం స్వీయ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమాజం ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీని శనివారం రాష్ట్ర డీజీపీ సందర్శించారు. అందులో భాగంగా పోలీసు అకాడమీ రాణి రుద్రమదేవి సమావేశ మందిరంలో శిక్షణ పొందుతున్న 323 మంది ప్రీ ప్రమోషనల్ ట్రైనీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు కీలకంగా ఉంటారని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాల్సిన బాధ్యత వారిపై ఉందని వివరించారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనీలు పదవీ విరమణకు దగ్గరగా ఉన్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్త్ మాట్లాడుతూ.. ప్రీ ప్రమోషనల్ ట్రైనీల శిక్షణలో అకాడమీ ఆరోగ్యం, నాయకత్వ అభివృద్ధిపై దృష్టి సారించి అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. వీరికి శిక్షణలో స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, సైబర్‌క్రైం, నాయకత్వం, యోగ, ఫీల్డ్ వ్యూహాలలోని అంశాలను బోధించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో జోన్ -6(చార్మినార్) నుంచి 145 మంది, జోన్



సమావేశం దృశ్యాలు

-5(యాదాద్రి) నుంచి 90 మంది, మల్టీజోన్ -1, మల్టీజోన్-2 ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి.నర్మద, అకాడమీలోని అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు, ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న కొంగరకలాన్‌లో

# ఎస్సీ వర్గీకరణపై బహిరంగ విచారణ

● హాజరుకానున్న ఏక సభ్య విచారణ కమీషన్ చైర్మన్ డా. జస్టిస్ షమీయా అఖ్తర్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ చైర్మన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఈ నెల 10 వ తేది ఉద యం 10: గంలకు ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ, వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ రావడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి యస్ మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్సి సంఘ నాయకులూ, మేధావులు పార్టీ నాయకులూ ఎస్సి ఉప కులాల వర్గీకరణపై తమ యొక్క అభిప్రాయాలను ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్‌కి అందజేయాలని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన హోంగార్డ్స్



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం హోం గార్డ్స్ అధికారులకు రోజువారీ వేతనం రూ. 1000 యూనిఫారం అలవెన్స్, హోం గార్డ్స్ వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ. 200 మరణించిన హోం గార్డ్స్ అధికారుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం, మెరుగైన వైద్య చికిత్స కొరకు హెల్త్ కార్డ్స్ లను ఇస్తామని ప్రకటించిన సందర్భంగా శనివారం జిల్లా హోం గార్డ్స్ అధికారులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా హోం గార్డ్స్ ప్రెసిడెంట్ సుధాకర్ మాట్లాడుతూ... సిఎం హోం గార్డ్స్ అధికారుల సేవలను గుర్తించి యూనిఫామ్ అలవెన్స్, పరేడ్ అలవెన్స్‌లు, రోజువారీ వేతనం 1000గా పెంచడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అదేవిధంగా చనిపోయిన హోం గార్డ్స్ అధికారుల కుటుంబాలను 5 లక్షల నష్ట పరిహారం, హోం గార్డ్స్ అధికారులకు మెరుగైన చికిత్స కొరకు హెల్త్ కార్డ్‌లు ఇస్తామని తెలిపినందుకు వికారాబాద్ హోం గార్డ్స్ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దు

● ఎంఈవో ఎం రాందాస్



దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈవో ఎం రాందాస్

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దని, వారికి అండగా నిలవాలని ఎంఈవో ఎం రాందాస్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. దివ్యాంగుల ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నరసింహా రెడ్డి, ఘాన్సి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుబియానా, ఈఆర్‌పీ సత్యనారాయణ, ఎం యాదయ్య, సీఆర్‌పీలు జగదీష్, గిరీష్, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

## మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్





కొత్తూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): అనునిత్యం తమ ఇండ్లు, వాకిలి వదిలి ఊరు వాడా శుభ్రం చేస్తూ ప్రజారోగ్యానికి పాటుపడుతున్న మున్సిపాలిటి సిబ్బంది సేవలు వెలకట్టలేనివని కొత్తూర్ మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్ అన్నారు.పాలక ప్రభుత్వాలతో పాటు ప్రజలంతా మున్సిపల్ కార్మికుల ఇబ్బందులు గుర్తించాలని ఆమె కోరారు. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కొత్తూర్ మున్సిపాలిటిలో పనిచేస్తున్న సిబ్బందికి శనివారం కౌన్సిలర్ హేమదేవేందర్ ముదిరాజ్ సొంత ఖర్చులతో మంకీ క్యాప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజు తెల్లవారుజామున వీధుల్ని శుభ్రం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సు కొరకు ప్రజలంతా తోడ్పాటునచచాలని కోరారు. చలికాలంలో సిబ్బంది ఇబ్బందులు గుర్తించి తనవంతుగా ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు. సందర్భంగా తమ ఇబ్బందులు గుర్తించి మంకీ క్యాప్‌లు పంపిణీ చేసిన కౌన్సిలర్‌కు మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

# బాలమల్లేష్ మరణం విప్లవోద్యమానికి తీరని నష్టం ప్రొఫెసర్ హరగోపాల్






శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 07) : కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బికేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందిన ఎన్ బాల మల్లేష్ మరణం విప్లవ పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు.

ఆయన సంతాప సభను శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్లో ఏర్పాటు చేశారు ఈ సంతాప సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.

పుట్టుక చావు సాధారణమైన విషయాలే కానీ పేదల కోసం అనునిత్యం పోరాడుతూ ప్రజా జీవితమే తన జీవితంగా భావించే ప్రజల కోసం పనిచేసే అశువులు బాపిన నాయకుల జీవితాలు త్యాగాలతో కూడుకున్నవి అని ఆయన అన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ భాష .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా జీవిస్తే ఆ విలువే వేరు అని వారు అన్నారు కమ్యూనిస్టుల ప్రతి అడుగు ప్రజల కోసమే వారు అన్నారు. .బి కే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్మల్ పాండే. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి. డీకేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాములు సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కావలి నరసింహ ముత్యాల యాదిరెడ్డి కే రామస్వామి బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య బి కే యం యు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ సామిడి శేఖర్ రెడ్డి ప్రభు లింగం భారతరాజు నరసింహ శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.




# కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారమే

## - జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ - ఉన్మాద చర్యను ఖండిస్తూ ఘన నివాళి



యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 7): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోలు గ్రామం లో ఇటీవల జరిగిన కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారం తో పరువు కోసమే జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని నందివనపర్తి గ్రామంలో ని జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్బం గా యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడుతూ... హత్యను తీవ్రంగా ఖండిస్తూ కార్యవర్గం కొవ్వత్తులతో నందివనపర్తి గ్రామ వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించి, నాగమణికి ఘన నివాలి అర్పించామని తెలిపారు. నాగమణిని పెళ్లి చేసుకున్న శ్రీకాంత్ మాల కులస్థుడిని, పెళ్లి కారణం తోనే జరిగిన హత్య అని, దీన్ని కొన్ని కుల సంఘాలు ఆస్తి తగాదా గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ నాగమణి భర్త, బాధితుడు శ్రీకాంత్ పైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని, జరిగిన విషయం అందరికి తెలుసునని, మార్చి రాసే ప్రయత్నం చేయొద్దని హేచ్చరించారు. నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చునేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, కేవలం కుల వివక్షతో సొంత అక్క ప్రాణాలు తీయడం దుర్మార్గమైనది అని, నింది తుడిని కఠినంగా శిక్షించాలని అలాగే శ్రీకాంత్ కి ప్రాణ హాని ఉన్నందున పోలీసులు భద్రత కల్పించాలని ప్రభుత్వం స్పందించి శ్రీకాంత్ కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు తెలగమల్ల నరేందర్ , ప్రశాంత్, మరాఠి నర్సింహా, పెరుమాళ్ళ స్వామి ,బుగ్గారాములు ,భూపతి భరత్, సువర్ణ, బుగ్గమ్మ, ఉమాదేవి, లక్ష్మమ్మ, భవాని పాల్గొన్నారు.

# పనిచేసే నాయకురాలు డీకే అరుణమ్మ

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 7): మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు రొల్లు రఘురాములు గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..మూడు దశబ్దాల నుండి మహబూబ్ నగర్ పార్లమెంట్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కాలేదు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారి కృషి తో ప్రమాణస్వీకారం చేసిన రెండు, మూడు నెలల్లోనే 90 కోట్ల బడ్జెట్ తో నవోదయ పాఠశాల తీసుకరావడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు.పని చేసే నాయకులను ఎన్నుకుంటే ఫలితం ఉంటుందని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ప్రతి సంవత్సరం 600మంది విద్యార్థులు 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్నతమైన విద్యను అందించి %×ూూ, ×ూూ% లను తయారు చేసిన ఘనత నవోదయ పాఠశాలలది అని అన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ లో నూతనంగా రెండవ నవోదయ పాఠశాలను తెచ్చిన ఎంపీ అరుణమ్మ కు ప్రజల తరుపున బిజెపి కార్యకర్తల తరపున విష్ణువర్ధన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు . బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రఘు రాములు గడ్ మాట్లాడుతూ..కేశంపేట భారతీయ జనతా పార్టీ తరఫున నవోదయ విద్యాలయాన్ని మహబూబ్ నగర్ తీసుకువచ్చినందుకు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రాబోయే కాలంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ప్రాంతం ఎంతో అభివృద్ధి కోసం డీకే అరుణమ్మ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పద్మ కృష్ణయ్య అనేమోని కృష్ణ యాదవ్, పగిటిపాల కోటి తదితరులు ఉన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండాలి

## బిజెపి బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు ఆర్ రామకృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 07):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క అభివృద్ధి పనిలో కేంద్రం నిధులు ఉంటాయని గుర్తు చేశారు.గత ప్రభుత్వం దేశ ప్రధానికి గౌరవం ఇవ్వకపోతే ప్రజలు రాష్ట్రంలో ఏ తీర్పును ఇచ్చారు. అదే గతి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు లోకం రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి లాల్ సందీప్ సీనియర్ నాయకులు రాజకుమార్ గోపాల్ సైదులు దేశపాక జగన్ ప్రవీణ్ గౌడ్ లక్ష్మణ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్ళ పంపిణి



నందిగామ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 07): నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్‌గౌడ్ సొంత ఖర్చులతో శనివారం ప్లేట్లు, వాటర్ బాటిళ్ళను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు తనవంతు తోడ్పాటుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంచాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.